



మధ్యాహ్నం రెండు గంటలయింది.

అప్పుడే హాస్పిటల్‌నుండి వచ్చిన నేను, బట్టలు మార్చుకొని, భోజనాల గదిలోకి వెళుతూ, గేటు చప్పుడయినట్లయితే తల తిప్పి బయటికి చూశాను.

గేటు తెరుచుకొని ఓ అమ్మాయి గుబగుబలా బాగా మెల్లిగా నడిచి వస్తూంది.

నేనూ, శ్రీవారూ—ఇద్దరం గవర్నమెంటు డాక్టర్లమే కాబట్టి పేషంట్స్ ఇంటికి రావడం చాలా అరుదు. అయినా అప్పుడప్పుడు లేడీ పేషంట్సు వస్తూనే ఉంటారు. భోజనం అయ్యాక మాట్లాడవచ్చునే ఉద్దేశ్యంతో లోపలికి వెళ్ళి, "డాక్టరుగారు భోజనం చేస్తున్నారు" అని చెప్పి, ఆ అమ్మాయిని డ్రాయింగు రూములో కూర్చోబెట్టు మని పనిమనిషితో చెప్పించాను.

భోజనంచేసి, ఇవతలి గదిలోకి వచ్చి, కిటికీ దగ్గర

వాయిదాలమీద ట్రాన్సిస్టర్



ప్రపంచ ప్రసిద్ధమైన నేషనల్ డీలక్స్ 3 బాండ్స అఖిల ప్రపంచ పోర్టబుల్ ట్రాన్సిస్టర్. రు. 285/- ఖరీదయినది నెలసరి రు. 10/—ల వాయిదాల మీద పొందండి. ప్రతిపల్లెకు, బస్తీకి పంపవచ్చును. వ్రాయండి.

**IMPEX INDIA (WAP)**
**P. B. 1045, Delhi-6.**



అనన్య సామాన్య ప్రచారంగల
తెలుగు వారపత్రిక
ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక


విల్చున్న నాకు, తల ఎత్తేసరికి ఆ అమ్మాయి కనిపించింది.

"పాపం! ఒంటరిగా కూర్చోలేకేమో టేబిల్ మీద ఉన్న మాగజైనును తీసుకొని, వరసగా కాగితాల్ని తిప్పుతూందేగాని చదువుతున్నట్లు లేదు. చాలా అలిసిపోయినట్లు మొహమే చెబుతూంది. చూస్తూంటే ఆ అమ్మాయిని ఎప్పుడో చూసినట్లనిపించింది. మహా అందగత్తె కాకపోయినా, ఏమిటో అర్థంలేని, అర్థంకాని ఆకర్షణ ఉంది ఆ మొహంలో. కళ్ళు చిన్నవిగానే ఉన్నట్లున్నాయి. మరీ కొనదేలిన నాసిక కాకపోయినా ఫర్వాలేదు. బాగానే ఉంది. బంగారంలాంటి మేనిఛాయ కాదు. మామూలు చామనఛాయే. అయినా అందులో ఓ వింత మెరుపు ఉంది.

తదేకంగా ఆ అమ్మాయివైపే చూశాను. మొహం కొద్దిగా వాడినట్లున్నా, అమ్మాయి పేషంటులా కనిపించలేదు. మరింకెందుకు నా దగ్గిరికి వచ్చిందో తెలియలేదు. అయినా తినబోతూ రుచి అడగడం దేనికి?. . .

ఏమీ తెలీనిదానిలా నిర్లక్ష్యంగా, సహజమైన నా డాక్టరు హోదాలో గదిలోకి అడుగు పెట్టాను.

చప్పుడుతో తల ఎత్తిన ఆ అమ్మాయి, నన్ను చూస్తూనే మాగజైను సోఫాలో పడేసి చటుక్కున లేచి నిల్చుంది.

"నమస్కారమండీ" అంది.

సోఫాదగ్గిరికి నడుస్తూనే ఆ అమ్మాయి కళ్ళల్లోకి చూశాను.

చాలా ఆమాయికంగా ఉన్నాయి ఆ కళ్ళు.

"కూర్చోవమ్మా! ఏమిటి జబ్బు?" అన్నాను కూర్చుంటూ.

ప్రతి డాక్టరూ తన పేషంటుకు వేసే మొదటి ప్రశ్న అదే!

ఆ అమ్మాయి కొద్దిగా ఇబ్బంది పడిపోయినట్లు కనిపించింది.

"అబ్బే! నేను పెషంటును కానండి." సూటిగానే జవాబిచ్చింది ఆ అమ్మాయి.

నా ఊహ తప్పి పోలేదనుకున్నాను.

"అయితే, మరి ఏం కావాలమ్మా?" అన్నాను.

'పెషంటుగా కాకపోతే మరింకెందుకు వచ్చినట్లు?. . బాగుంది! పేషంటుగా కాకపోతే ఇంకే విధంగానూ ఎవ్వరూ నా దగ్గిరికి రాకూడదన్న మాట.' నాలో నేనే అనుకొని నవ్వుకున్నాను.

కాని ఆ అమ్మాయి నా మొహంమీద వెలిగిన చిరునవ్వుని గమనించలేదులా ఉంది.

"మీరు . . . ఈసారి యం. బి. బి. యస్. అప్లికేషన్ ఫారంస్ చూసి, సెలెక్టు చేసేవాళ్ళ కమిటీలో మీరూ ఓ మెంబరని తెలిసి . . ." నా వైపు చూసింది ఆ అమ్మాయి.

ఆశ్చర్యపోయాను.

"అవును. నేను మెంబర్నే. అయితే ఏం?. . . అప్లయిచేసే టైం ఎప్పుడో అయిపోయిందే?" అన్నాను.

"అప్లయి చేసేశానండి? . . . కాని. . ."

సందేహించింది ఆ అమ్మాయి.

రికమెండేషను కోసం వచ్చిందేమోననే అనుమానం కలిగింది.

చటుక్కున అడిగాను: "రికమెండేషను కోసమా?" నాకు తెలియకుండానే ఆదోమాదిరిగా మారిపోయింది కంఠం.

కంగారుపడిపోయింది ఆ అమ్మాయి.

"అబ్బే! అదేంలేదండీ. నాకు ఫస్టుక్లాసు వచ్చింది. అది కాదు. . ."

ఆ అమ్మాయి ఫస్టుక్లాసు స్టూడెంటు అనగానే నాకూ ఆ అమ్మాయంటే గౌరవం కలిగింది.

"అయితే ఇంకేమిటమ్మా? ఫాం సరిగ్గా ఫిలప్ చెయ్యలేదా?. . . మార్కులు సరిగ్గా వేసిఉంటే అంతేచాలు. మిగతా విషయాలు సరిగ్గా లేకపోయినా తరవాత మేం చూసుకుంటాం. నువ్వేం భయపడకు" అన్నాను.

"అన్నట్లు నీ పేరేమిటి? పర్సెంటేజ్ ఎంత?" అని అడిగాను యాథాలాపంగా.

"పల్లవి. ఎనభై అయిదు పాయింట్ ఆరు."

చటుక్కున తలఎత్తి ఆ అమ్మాయివైపు చూశాను.

'పల్లవి. . . పల్లవి. . . సైన్సులో అవుట్

[illegible]


# ఫోస్ఫోమిన్,




శక్తిని వెంపొందించును
ఆకలిని అధికముచేయును
సహనశక్తిని
హెచ్చించును,
శరీరముయొక్క రోగనిరోధక శక్తిని
ఎక్కువ చేయును

అవును —
కుటుంబము అంతటికి
ఫోస్ఫోమిన్
వల్ల ఆరోగ్యము కలుగును.

ఫాస్ఫోమిన్...బి కాంప్లెక్స్ విటమినులు మల్టిపల్ గ్లిసరోఫాస్ఫేట్లుగల అనువవైన మంచి రుచిగల టానిక్.

SQUIBB TTT

SARABHAI CHEMICALS

shilpi sc 50/67Tel.

అనుకున్నాను పొద్దున అప్లికేషన్ చూస్తూ.

సంతోషంగా ఆ అమ్మాయినే చూస్తూ, "ఓహ్! అయితే నువ్వేనన్నమాట. ముందు నిన్నే సెలెక్ట్ చెయ్యాలనుకున్నాం. ఇక నువ్వేమీ కంగారు పడకు" అన్నాను.

బాధగా చూసింది ఆ అమ్మాయి.

"చాలా థాంక్స్! కాని ఒక్క మాటండి. సెలెక్ట్ అవడం నా కిష్టం లేదు. మీ రెలాగైనా సరే నన్ను సెలెక్ట్ చెయ్యకండి." అమాయికంగా అంది.

మరీ ఆశ్చర్యపోయాను. "అంటే?!"

"నాకు యం. బి. బి. యస్. చదవడం ఇష్టం లేదు." తల వంచుకుంది.

"అల్లాంటప్పుడు అప్లయి చెయ్యకుండా ఉండవలిసింది. అయినా ఇప్పుడేం? వద్దనుకుంటే మానెయ్యవచ్చుగా?" అన్నాను.

"ఉహూ. మీరు సెలెక్ట్ చేశారంటే అమ్మ, నాన్న పట్టుబట్టి నన్ను చేర్పించేస్తారు. కానీ నా కేమో చదవాలని లేదు. హాయిగా పెళ్లి చేసుకోవాలని ఉంది."

చప్పున గుర్తు వచ్చింది ఆ అమ్మాయి ఎవరో. అవును. ఆ అమ్మాయే! ఆ రోజుకూడా తను ఇల్లాగే ఆశ్చర్యపోయింది.

"మీరు మరోలా అనుకోకండి. నేను యం. బి. బి. యస్. లో చేరితే, ఆ కోర్సు అయ్యేవరకు అమ్మ, నాన్న నాకు పెళ్లి చెయ్యరు. అందుకోసం మీరు. . ."

నా ఆలోచనల్ని కట్టిపెట్టి తదేకంగా ఆ అమ్మాయినే చూస్తూ,

"పెళ్లిలో ఏముందమ్మా? ఎప్పుడైనా చేసుకోవచ్చు. కానీ చాల విలవ అయిన మెడిసిన్‌లో సీటు దొరకటమే కష్టం. అల్లాంటిది దొరుకుతున్నప్పుడు ఎందుకు చేరకూడదు? రేపు నువ్వు ఓ పెద్ద డాక్టరువు అయి. . ."

యథాలాపంగా చెప్పుకుపోతున్న నన్ను హఠాత్తుగా ఆపేసింది ఆ అమ్మాయి.

"నాకు అల్లాంటి పెద్దపెద్ద కోరిక లేం లేవండి. పెళ్లి చేసుకొని సామాన్యంగా జీవించాలని ఉంది. అసలు నేను డాక్టరయి ఏం చేస్తాను?" అంది ఆ అమ్మాయి.

"బాగుంది. దేశసేవ చెయ్యొచ్చు."

ఆ అమ్మాయి నవ్వింది.

"దేశసేవే చెయ్యాలనుకుంటే పెద్ద హోదానే ఉండక్కర లేదు. పైకి అలా చెప్పుకున్నా అసలు ఈ డిగ్రీలన్నీ డబ్బు సంపాదించటం కోసమే! ముందు దాని తరవాతే మరింకే ఆదర్శమైనా. నాకు కావలిసినంత డబ్బుంది. అమ్మానాన్నలకు ఒక్కతే కూతుర్ని. నేను చదివి డాక్టర్నయి సంపాదించినా ఏం చేసుకోను? నా కోరిక తీరనప్పుడు ఇవన్నీ వేస్ట్."

"లేడీ డాక్టరు మాత్రం పెళ్లి చేసుకోదా ఏమిటి? నా విషయమే తీసుకో. ఫస్టియర్ చదివేటప్పుడే పెళ్లి చేసుకున్నాను."

"చదువుమీద ఇంటరెస్టు ఉన్నప్పుడు ఎన్ని కష్టాలు వచ్చినా చదవగలరు. నాకు అది లేదు. హాయిగా ఇప్పుడే పెళ్లి చేసుకొని, అందులో స్థిరపడిపోయి చక్కటి పిల్లల్ని కనాలని ఉంది. ఆడంబరం కోసం బలవంతం మీద చదివి, అమూల్యమయిన ఓ సీటుకు అన్యాయం

**స్త్రీలో మాతృత్వపు కోరిక నశించిన నాడు సృష్టిలో మాధుర్యం అంటూ ఏమీ ఉండదు. చదువులు, సంపాదనలు, కృత్రిమ హోదాలు స్త్రీలను జీవన మాధుర్యానికి దూరంగా తీసుకుపోతున్నాయి. ఇతర కోరికలెక్కువై మాతృత్వపు కోరిక సన్నగిలిపోతోంది. అందుకే స్త్రీలలో సహజలాలిత్యం, సౌకుమార్యం తగ్గిపోతున్నవి. తాను స్త్రీనని అనుక్షణం గుర్తించే స్త్రీ మమతలు పండించుకోగలదు. మధురిమలను పంచిపెట్టనూ గలదు.**

చేకూర్చేకన్నా, చదువుమీద ఆసక్తి ఉండే మరింకెవరికైనా ఆ సీటు ఉపయోగపడితే న్యాయంగానూ ఉంటుందికదా? అమ్మా నాన్నలతో వాదించి, వాదించి విసిగిపోయాను. ప్లీజ్. మీరు ఎల్లాగైనా సరే. . ."

"మీ నాన్న పేరేమిటి? ఏం చేస్తున్నారు?" అని అడిగాను.

చెప్పింది ఆ అమ్మాయి.

నా అనుమానం తీరిపోయింది.

ఇక ఆ అమ్మాయితో వాదించి లాభం లేదు. అది ఆ అమ్మాయికి ఈ నాటి కోరిక కాదు. చిరకాలంగా ఉన్న కోరిక.

"సరేనమ్మా! నువ్వు మీ నాన్నను నా దగ్గిరికి పంపు. నేను నచ్చచెబుతాను" అని నా అడ్రస్సిచ్చాను.

"చాలా థాంక్సండీ" అని వెళ్లిపోయింది ఆ అమ్మాయి.

వెళుతున్న ఆ అమ్మాయి వైపే చూస్తూండిపోయాను. ఆ అమ్మాయికి బహుశః నేను జ్ఞాపకం లేకపోవచ్చును. కానీ నాకు ఆనాడు జరిగిన సంఘటన బాగా గుర్తుంది.

అప్పుడు తను హైదరాబాదులో డాక్టరు. ఓ మేడమీద కాపరం ఉండేది తను. ఆ రోజు హాస్పిటల్‌కు వెళ్లాలని త్వరత్వరగా తయారవుతూంది.

మెళ్లో స్టెతస్కోపు వేసుకొని, చేతిమీద మడతలో ఉన్న కోటుని అలా వేసుకొని ఆ రోజు ఏమేం చెయ్యాలో డైరీ చూసుకుంటూ ఉంది తను.

అంతలో కింది ఇంటివాళ్లమ్మాయి—అయిదేళ్లది—పరుగుపరుగున వచ్చింది, బుట్టలా కట్టబెట్టుకున్న పట్టుపరికిణీని అపసోపాలు పడి సర్దుకుంటూ. చంకలో ఆ అమ్మాయిఅంత ఎత్తులో ఉన్న చక్కటి మగ బొమ్మ. ఎలా తిప్పితే అలా కళ్లు తిప్పుతుం దది!

"డాక్టరు ఆంటీ. . . డాక్టరు ఆంటీ. . . పాపాడికి నిన్న రాత్రినుండి జ్వలంగా ఉందండీ. . . చూడలూ?" చేతిలో ఉన్న బొమ్మని అతి జాగ్రత్తగా టేబిల్‌మీద పడుకోబెట్టింది.

"నా కిప్పుడు టైం లేదమ్మా, పాపా. సాయంత్రం వచ్చి చూస్తాను" అన్నాను త్వరగా వెళ్లాలనే ఉద్దేశ్యంతో.

"అయ్యో!. . . సాయంత్రమా?. . . ఎలాగండీ?

**రోషన్**

అప్పటికి జ్వలం ఎక్కువయిపోతుందే పాపాడికి!" చిన్నగా ఉన్న కళ్లు విశాలంగా చేసి, భయంగా నా కేసి చూసింది ఆ అమ్మాయి.

కన్నకొడుకు మరణావస్థలో ఉంటే ఆదుర్దాపడే కన్నతల్లి కళ్లల్లో ప్రతిఫలించే భయాలు స్పష్టంగా కనిపించాయి నాకు, ఆ అమ్మాయి కళ్లల్లో.

భగవంతుడి సృష్టి ఎంత విచిత్రమైంది! లోకమంటే ఏమిటో ఇంకా తెలియదు కాని మాతృత్వపు ప్రేమ నెరుపుతుంది ఆ అమ్మాయి.

నిజంగా అల్లాంటి దీనావస్థ కళ్లముందు ఉంటే డాకరునైనా బాధపడేదాన్నేమోగాని, ఆ అమ్మాయి కళ్లల్లో కదలాడే భయరేఖల్ని చూస్తూ ఉంటే నవ్వు వచ్చింది.

జీవం లేని ఆ బొమ్మ, ఆ బొమ్మకు జ్వరం వచ్చినట్లు కన్నతల్లి కంటే ఎక్కువగా ఆత్రపడే ఆ పాప!

"ఒక్క చిన్న ఇంజీషను ఇచ్చి వెళ్లండి, డాట్టరూ, మళ్లీ సాయంత్రం చూడండి" అంది నా నవ్వుని ఏ మాత్రం పట్టించుకోకుండా.

నవ్వుకుంటూనే టేబిల్‌మీద ఉన్న ఆ బొమ్మని చేతుల్లోకి తీసుకొని, బొమ్మకి తొడిగించి ఉన్న బట్టల్ని చూస్తూ, "ఎప్పుడూ బొమ్మలాటేనా? చదువుకోరాదూ?" అన్నాను.

కానీ ఆ అమ్మాయి నా మాటల్ని వినిపించుకోలేదు.

"మెల్లిగా పట్టుకోండి, డాట్టరు ఆంటీ. పాపాడు కింద పడిపోతాడు." చేతులు చాపుతూ అంది.

వాణ్ణి మరీ బల్లమీద పడుకోబెట్టి, ఆ అమ్మాయి సంతృప్తి కోసం ఓ ఇంజక్షను తీసుకువచ్చి, గుచ్చి తీసినట్లు నటించాను.

చటుక్కున అంది: "అరే! అది పెట్టి చూడండి, డాట్టరుఆంటీ! లేకపోతే జ్వరం ఎట్లా తెలుస్తుంది?" మునికాళ్లమీద నిల్చుంటూ మెళ్లోని స్టెతస్కోపును చూపించింది.

నవ్వుకొని అదీ పెట్టి చూశాను.

మళ్లీ తల ఎత్తేసరికి ఆ అమ్మాయి నన్నూ, నా స్టెతస్కోపునీ పరీక్షగా చూస్తూంది.

స్టెతస్కోపు వైపు ఇంకా అలాగే చూస్తూ "నేను పెట్టుకొని బాబుకు ఎంత జ్వరం ఉందో చూడనా?" అంది ఆశగా.

స్టెతస్కోపుని ఆ అమ్మాయి చెవుల్లో పెట్టి చూడమన్నాను.

మామూలుగా ఉన్న కనురెప్పల్ని ఏదో అర్థమైనట్లు విశాలంగా చేసి, "అబ్బ! ఎంత జ్వరంగా ఉందో!" అంది.

నేను అదేం గమనించకుండా, "చూడు, ఇది వేసుకుంటే ఎంతఅందంగా ఉన్నావో! బాగాచదువుకుంటే నువ్వూ డాక్టరయిపోతావు. మరి అవుతావా?" అన్నాను.

ఆ అమ్మాయి నా వైపు విచిత్రంగా చూచి "ఉహూ" అంది.

ఆశ్చర్యపోయాను.

"ఏం? డాక్టరు అంటే ఇష్టం లేదా?" అన్నాను.

"ఇష్టమే. కాని చదవను. పెద్ద డాక్టరును పెళ్లి చేసుకుంటాను" అంది పిల్లాణ్ణి అతి జాగ్రత్తగా ఒళ్లోకి తీసుకుంటూ.

"పెళ్లి చేసుకొని ఇల్లాంటి బాబును కంటావా?"

అన్నాను ఆ అమ్మాయి ఇచ్చిన జవాబుకు ఆశ్చర్య పోయినా, నవ్వుతూ.

అందంగా సిగ్గుపడింది ఆ అమ్మాయి.

"బాబుకు జ్వరం తగ్గిపోతుంది కదా. మరీ సాయంత్రం వస్తాను, డాక్టరుఆంటీ" అంటూ వెళ్లిపోయింది.

వెళుతూ వెళుతూ, "డాక్టరుఆంటీ జ్వరం తగ్గిపోతుందన్నారు కదా. ఇంకా ఏడుపు ఎందుకురా? ఏడవకురా, నాన్నా. . . ఏడవకు! పోతుందిలే జ్వరం" అంటున్న మాటలు వినిపించి చిన్నగా నవ్వుకున్నాను.

ఆ మాటలు ఇప్పటికీ నా చెవుల్లో ప్రతిధ్వనిస్తూ ఉంటాయి.

ఆ అమ్మాయి నిజంగా మాతృత్వాన్ని పొందలేదు. నిజంగా తల్లి కాదు. ఆ అమ్మాయి తన కన్నకొడుకు కంటే మిన్నగా ప్రేమించింది ఉత్త రబ్బరుబొమ్మను! అయినా ఆ అమ్మాయి ఎంత సహజంగా, కన్నతల్లిలా అంది!

"ఏడవకురా, నాన్నా ... ఏడవకు." అదే అమ్మాయికి ఈ రోజు, ఇంత వయసు వచ్చినా చిన్ననాటి కోరిక నశించలేదన్నమాట.

నా ఆలోచనకు నాకే నవ్వు వచ్చింది.

అసలు స్త్రీలో మాతృత్వపు కోరికే నశిస్తే, ఇక సృష్టిలో మాధుర్యం అంటూ ఏం ఉంటుంది? ఎక్కడుంటుంది?

ఆ అమ్మాయిలో ఆ కోరిక అంత బలంగా ఉంటే, ఎం. బి. బి. యస్. చదవమని బలవంత పెట్టినా, సరిగ్గా చదవదు.

ఆ అమ్మాయి అన్నట్లు, ఆ అమ్మాయికి ఏం తక్కువ లేదు కష్టపడి చదివి, డబ్బు సంపాదించడానికి. ఆ అమ్మాయికి అన్నీ ఉన్నప్పుడు మనస్సుకు నచ్చినట్లు జీవితం సాగించాలని కోరుకోవడంలో తప్పు లేదు.

ఆ విధంగానే ఆ అమ్మాయి వాళ్ల అమ్మా నాన్న లకు నచ్చచెప్పాలని అనుకున్నాను.

* * *

దాదాపు నెల రోజులు గడిచిపోయాయి.

ఆ రోజు సాయంత్రం డ్యూటీ లేనందువల్ల బయట లాన్‌లో కుర్చీ వేసుకొని తీరిగ్గా పేపరు చదువుకుంటున్నాను.

బయట రిక్షా ఆగిన చప్పుడుతో తల ఎత్తి చూశాను.

పల్లవి లేతనీలం పట్టుచీర కట్టుకొని, ఒక్కతే వస్తూంది.

దగ్గిరికి వచ్చాక నవ్వుతూ కుర్చీ చూపించాను.

కూర్చుంటూ చేతిలో ఉన్న పసుపుకుంకుమలు అంటించిన కవరును నా చేతికి అందించింది.

అందుకుంటూ "శుభలేఖా?" అన్నాను.

చిన్నగా నవ్వింది పల్లవి.

శుభలేఖను చూస్తూ ఉంటే, పల్లవే మాట్లాడ సాగింది.

"చాలా థాంక్సండీ, డాక్టర్! ఆ రోజు మీరే గనక అమ్మా నాన్నలను ఒప్పించి ఉండకపోయి ఉంటే ఈ రోజు నా కోరిక తీరేది కాదేమో" అంది.

నవ్వాను.

"పెళ్లయింది! అమ్మా నాన్నలకు నేను డాక్టరు అవ్వాలని ఎంత పట్టుదలగా ఉండేదో!"

"వాళ్ల కోరిక కేంలేగాని ముందు అనుభవించ బోయేదానివి, నీ కోరిక కదా ముఖ్యం" అన్నాను.


"సరే. వరుడుకూడా నీ సెలెక్షనా, లేక అమ్మా నాన్నల సెలెక్షనా?" అన్నాను నవ్వుతూ.

"నా సెలెక్షనూ, అమ్మా నాన్నల సెలెక్షనూను! పోతే, అమ్మానాన్నలు సెలెక్టు చేశాకే నేనూ సెలెక్టు చేశాను."

"అయితే ఆదర్శగృహిణివి కాబోతున్నావన్నమాట." అందంగా సిగ్గుపడింది పల్లవి.

"మీరు తప్పకుండా రావాలండీ పెళ్లికి. ముందు మీ ఆశీర్వాదాలే తీసుకోవాలి నేను" అంది వెళుతూ.

నవ్వుకున్నాను ఆ అమ్మాయికి నాపై అన్న గౌరవానికి. నాకూ ఆ అమ్మాయి అంటే వాత్సల్యం




కలిగింది. తనంతకు తానే "పెళ్లి, పెళ్లి" అన్నా నా కెందుకో ఆ అమ్మాయిని చిన్నతనంగా చూడ బుద్ధి కాలేదు. పైగా అదో ప్రత్యేకమైన వ్యక్తిత్వం కలదానిలా కనిపించింది.

* * *

పెళ్లికి వెళ్లాను. నిజానికి పెళ్లి చాలా ఆడంబరం గానే జరిగింది. వరుడు డాక్టర్.

ఇద్దరూ వచ్చి నా పాదాలను తాకుతూ ఉంటే ఒక్క క్షణం తనువంతా పులకరించిపోయింది. చాలు, జీవితంలో ఆ ఒక్క క్షణం చాలు.

ఇన్నాళ్ల సంసారజీవితంలో మాతృత్వం పొందని నేను, ఆ క్షణాన్ని పదిలంగా మనసులో దాచుకున్నాను.

అందంగా, కొత్తగా ఉన్న అత్తవారింట చూస్తూ మురిసిపోతూంది పల్లవి.

ఊరుకోలేక "ఇదుగో, పల్లవీ! పెళ్లయిపోయింది కదా. ఇక వార్డులో ఓ బెడ్ రిజర్వు చేసిపెట్టనా?" అన్నాను పల్లవిని ఉడికించాలనే ఉద్దేశ్యంతో.

సిగ్గుపడిపోతూనే నవ్వింది పల్లవి.

"కృష్ణా, రామా అంటూ ఇప్పుడన్నా పెళ్లి చేసుకున్నాను. అప్పుడే ఎలా? ఒక్క సంవత్సరం ఆగండి. అప్పుడు ఎంత దూరంలో ఉన్నా నేనే మీకు టెలిగ్రాం ఇస్తాను. అప్పుడు రిజర్వు చేసిపెట్టండి" అంది.

వరుడితో సహా అందరం నవ్వుకున్నాము పల్లవి చిలిపితనానికి.

* * *

పల్లవి అన్న మాట తప్పలేదు.

టెలిగ్రాం ఇచ్చింది గానీ ఎనిమిదేళ్ల తరవాత.

స్టేషనుకు వెళ్లాను రిసీవ్ చేసుకోడానికి.

పల్లవిలో మార్పు వచ్చినట్లు ఊహించుకున్నాను గాని, ఏలాంటి మార్పూ రాలేదు పల్లవిలో. కనీసం కొద్దిగా లావైనా ఎక్కలేదు. ఎనిమిదేళ్ల క్రితం ఎల్లా ఉండేదో, అల్లాగే ఉంది కానీ గర్భిణి.

ఇంటికి వచ్చాక అడిగాను.

"ఇదేం? ఇంత లేటుగా వచ్చింది మీ టెలిగ్రాం?"

నవ్వింది పల్లవి.

"అప్పుడే ఇవ్వేద్దును గానీ, నా కోరిక విన్న దేవుడికికూడా ఏడిపించాలనిపించిందో ఏమో మరి, ఇన్నాళ్లవరకు ఆ అదృష్టం ఇవ్వలేదు. కనిపించిన ప్రతి డాక్టరునూ కన్సల్టు చేసి విసిగిపోతున్న సమయంలో, ఆ అనాథరక్షకుడికి కనికరం కలిగిందేమో ఇన్నాళ్లకు నా కోరిక తీర్చుతున్నాడు. పోనీలెండి, ఇప్పటికైనా తీరుతూంది. అదే సంతోషం."

ప్రయాణపు బడలిక, పైగా గర్భిణి. అందువల్ల ఆయాసంగా ఉన్నాయి మాటలు. ఆ మాటల్ని పల్లవి ఎంత చిలిపిగా చెప్పినా, కళ్లల్లో కనిపించిన భయాన్ని గుర్తించకుండా ఉండలేకపోయాను.

"పైగా ఆయన వద్దన్నా పట్టుబట్టి మీ దగ్గిరికే ఎందుకు వచ్చానో తెలుసా?. . . మీకైతే నా కోరిక బాగా తెలుసు. అతి జాగ్రత్తగా నా పిల్లాణ్ణి నాకు తప్పకుండా అప్పగిస్తారనే ఉద్దేశ్యంతో. . ." నా కళ్లల్లోకి నమ్మకంగా చూసింది పల్లవి.

నవ్వాను.

"అలా అయితే ఇప్పుడే హాస్పిటల్లో చేర్పించనా?" అన్నాను.

"అబ్బే! అప్పుడే ఎందుకు? రేపు వెళదాం. ఇంకా ఎనిమిది నెల్లే. ఒక్క రోజుకు ఏం మునిగిపోదు." హాయిగా మంచంమీద వాలుతూ అంది పల్లవి.

ఆ రోజు రాత్రి పల్లవికి కావలిసిన సౌకర్యాలు స్వయంగా చూసి వెళ్లి పడుకున్నాను.

పల్లవి ఎవరో. . . నే నెవరో. . . అయినా మా ఇద్దరి మధ్య ఆత్మీయత చాలా విచిత్రంగా పెనవేసుకు పోయింది.

నాకే ఓ కూతురు ఉండిఉంటే పల్లవికంటే ఎక్కువ ప్రేమించి ఉండేదాన్ని కాను. ఇల్లాగే ఆలోచించుకుంటూ పడుకున్న నేను, తలుపు తట్టిన శబ్దం అవుతూంటే లేచి, వెళ్లి తలుపు తెరిచాను.

దాసి రంగి కంగారుగా చెప్పింది.

"పైనున్న అమ్మగారికి నొప్పులు వచ్చేసినట్లున్నా యమ్మా. ఊర్కే బాధపడిపోతుండారు" అంది.

నాకూ కంగారయింది.

క్షణంలో పైకి చేరాను.

పల్లవికి ఇంకా నెలలు నిండకపోయినా, పడే ఆ బాధను చూస్తూ ఉంటే నాకూ ఏమిటో అనుమానం వచ్చింది.

సమయానికి ఆయన నైట్‌డ్యూటీ కోసం హాస్పిటల్లోనే ఉన్నారు.

ఆయనకు ఫోన్ చేసి, రంగి సహాయంతో నేనే కారులో పల్లవిని అతి జాగ్రత్తగా హాస్పిటల్‌కు తీసుకువెళ్లాను.

పల్లవికి ఆ రాత్రి మొదలయిన ఆ నొప్పులు మూడో రోజు మధ్యాహ్నం వరకు అల్లాగే ఉన్నాయి. సాయంత్రంవేళ అతి ప్రయాసమీదే కాన్పయింది. చేతుల్లో ఉన్న శిశువును చూడగానే మతి పోయింది. ఏం చెయ్యను? ... పైగా ... పైగా తల్లి కావాలనే గాఢమైన కోరిక ఉన్న పల్లవికి ఆ విషయం ఎలా చెప్పను?. . .

చేతుల్లో మృతశిశువు!. . . మంచంమీద మరిం కెప్పుడయినా మాతృత్వం పొందే అర్హతను పూర్తిగా కోల్పోయిన పల్లవి!

"ఆయన వద్దన్నా పట్టుబట్టి మీ దగ్గిరికి ఎందుకు వచ్చానో తెలుసా? మీకైతే నా కోరిక బాగా తెలుసు. అతి జాగ్రత్తగా నా పిల్లాణ్ణి నాకు తప్పకుండా అప్పగిస్తారనే ఉద్దేశ్యంతో. . ." పల్లవి అన్న మాటలు గుర్తుకువచ్చి, నా మీద నమ్మకం పెట్టుకు వచ్చిన పల్లవితో మరీ సహింపరాని పల్లవి మాతృహృదయం ఊహించటానికికూడా ఇష్టపడని ఆ రెండు విషయాలు ఎలా చెప్పడం? . . .

సాయంత్రం మరీ హాస్పిటల్‌కు వచ్చేసరికి అతి భయంకరమైన ఆ రెండు విషయాలూ పల్లవి భర్త పల్లవికి చెప్పేశాడు.

సంకోచిస్తూనే పల్లవి రూములోకి వెళ్లాను.

నిశ్చలంగా ఎటో చూస్తూ పడుకుని ఉంది పల్లవి. నేను వెళ్లగానే నా వైపు తిరిగింది.

"అయామ్ వెరీ వెరీ సారీ, పల్లవీ!" అన్నాను ఇంకేమనాలో తోచక.

నవ్వింది పల్లవి. జీవంలేని నవ్వు.

"నా దురదృష్టానికి మీరేం చేస్తారు, డాక్టర్!"

కొద్దిసేపు ఇద్దరి మధ్య నిశ్శబ్దం.

మెల్లిగా వచ్చిన ఆ మాటలకు ఆశ్చర్యంగా తల ఎత్తాను.

"పోనీ, ఈ జన్మకు కాకపోయినా. . . మరో జన్మకయినా. . ."

పల్లవి పెదవులమీద అదే జీవం లేని నవ్వు. ★

# అశ్‌ఫాక్ ఉల్లా

## బాలప్రభ

## చరిత్ర కందని మృతవీరులు

అశ్‌ఫాక్ ఉల్లా చూడడానికి అందంగా, లావుగా, ఎత్తుగా ఉండేవాడు. ఎప్పుడూ చిరునవ్వు నవ్వుతూ ఉండేవాడు. మంచి యుక్తవయస్సులో గంభీరంగా కనిపించేవాడు. అతని అన్నవద్దనున్న తుపాకీ పట్టుకొని ధైర్యంగా, వీరునిలా తిరిగేవాడు. శారీరక బలంతోపాటు అతనిలో మానసిక బలంకూడా ఉంది. రాంప్రసాద్ బిస్మిల్ షాజహాన్‌పురంలో విప్లవకారుల దళాన్ని స్థాపించి ఎంతోమంది వీరులను తయారు చేశాడు. ఆ వీరుల్లో అశ్‌ఫాక్ ఉల్లా పేర్కొనదగిన వాడు. సహాయ నిరాకరణోద్యమం దేశమంతట వ్యాపించినప్పుడు అతడు తన విద్యకు స్వస్తి చెప్పి ఉద్యమంలో పాల్గొన్నాడు. తరవాత రాంప్రసాద్ బిస్మిల్‌తో పరిచయం ఏర్పడగానే విప్లవవీరుల దళంలో చేరాడు. రాంప్రసాద్ ఆర్యసమాజ్‌కు చెందినవాడు. అశ్‌ఫాక్ మహమ్మదీయ మతానికి చెందినవాడు. రెంటికీ పొత్తు కుదరదు. అయినా వారు ఒకరి నొకరు అర్థం చేసుకొని మంచి మిత్రులయ్యారు. షాజహాన్‌పురంలో హిందూ ముస్లింలమధ్య తగాదా తీవ్రరూపం దాల్చి నప్పుడు ఈ ఇద్దరు మిత్రులు ఎంతో ప్రయత్నం చేసి ఆపివేయగలిగారు.

విప్లవకారులతో అశ్‌ఫాక్ రైలుదోపిడీలో పాల్గొని అద్భుత సాహసాన్ని ప్రదర్శించాడు. విప్లవకారులు ప్రభుత్వ ఖజానాను కొల్లగొట్టినప్పుడు అతడు విప్లవ కారులకు విరుద్ధంగా నిలిచాడు. కాని అనుచరులు లెక్కచెయ్యకుండా తమ పనిని కొనసాగించారు. అందు కతడు నిరాకరించలేదు. వారి విధానంలోని లోపాన్ని వారు తరవాత గ్రహించగలిగారు. రైలుదోపిడీచర్యలో ఖజానాపెట్టెను విప్లవకారు లెవ్వరూ పగులగొట్టలేక పోయారు. అప్పుడు అశ్‌ఫాక్ బయట కాపలా కాస్తున్నాడు. ఇది గ్రహించి అశ్‌ఫాక్ రెండు దెబ్బల్లోనే పెట్టెను బద్దలు కొట్టాడు. అతడు బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎన్నో ఉద్యమాలు జరిపి నందున 1925 లో ప్రత్యేక గూఢచారులు విద్రోహు లను పట్టుకోవడానికి ప్రయత్నించినప్పుడు విప్లవకారు లంతా పట్టుబడ్డారు. అశ్‌ఫాక్ తప్పించుకొని ఊరి వెలుపల అరమైలు దూరంలో నున్న చెఱుకుతోటలో దాక్కొన్నాడు. అతని ఇంటిని సోదాచేసి పోలీసులు తుపాకీని వశపరుచుకున్నారు. పోలీసులు, గూఢచారులు అతనికొరకు అన్ని ప్రదేశాల్లో గాలించారు. కాని ఫలితం లేకపోయింది. అతనికి సమయానికి భోజనం అక్కడికే వచ్చేది. పోలీసుల సమాచారం అతనికి వెంట వెంట అందేది.

ఇలా అజ్ఞాతంగా ఉండడంవల్ల తలపెట్టిన ఉద్యమం కార్యరూపం దాల్చదని అక్కడినుండి ఎవరి కంట పడకుండా బనారస్ చేరుకున్నాడు. అక్కడ అతని మిత్రులైన విప్లవకారు లెవ్వరూ అతనికి కనిపించ లేదు. అక్కడివారుకూడా కొందరు పట్టుబడ్డారు. చంద్రశేఖర్ ఆజాద్ లాంటి మరి కొందరు తప్పించుకొని పారిపోయారు. కాశీ విశ్వవిద్యాలయంలోకి వెళ్లి కొందరు మిత్రులను కలుసుకొని బీహార్ వెళ్లిపోయాడు. అక్కడ అతడు మధురకు చెందిన కాయస్థ బ్రాహ్మణుడని చెప్పు కొని, పది నెలల వరకు ఒక ఇంజనీరింగ్ కార్యాలయంలో ఉద్యోగం చేశాడు. అశ్‌ఫాక్ ఉర్దూలో మంచి శాయరీలు చెప్పేవాడు. అతని ఆఫీసరైన ఇంజనీర్‌కు ఈ విషయం తెలియగానే అతనిచే శాయరీలు చెప్పించాడు. అతని శాయరీలు విని హర్షించనివారే లేరు. ఇంజనీర్ సంతోషించి అతని వేతనాన్ని ఎక్కువ చేశాడు.

అతడు డాల్టన్‌గంజ్‌లో ఉన్నప్పుడు హిందీ, బెంగాలీ భాషలను నేర్చుకున్నాడు. అప్పు డక్కడున్న విప్లవకారులు పట్టుబడడం చూసి ఇక అక్క డుండడం లాభం లేదనుకున్నాడు. విదేశం వెళ్లి ఇంజనీరింగ్ చదవాలనుకున్నాడు. కాని దేశపరిస్థితి అతని స్మృతిపథంలో మెదలసాగింది. అవటినుండి ఢిల్లీ చేరుకున్నాడు. అక్కడ మిత్రుడొకడు తటస్థపడి, అతణ్ణి ఆదరించి ఇంటికి తీసుకువెళ్లి, భోజనం ఏర్పాటు చేయించి సత్కరించాడు. ప్రభుత్వం వద్ద డబ్బు తీసుకొని అశ్‌ఫాక్‌ను పట్టించాడు. అశ్‌ఫాక్‌పై నేరపరిశోధన